సాక్షి

# 6,100 పోస్టులతో డీఎస్సీ

## సీఎం జగన్ నేతృత్వంలో కీలక నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోదం

### టీచర్ అభ్యర్థులకు ప్రభుత్వం తీపి కబురు.. ఒకటి రెండు రోజుల్లో నోటిఫికేషన్ విడుదల

- 185 కేంద్రాల్లో 15 రోజుల పాటు డీఎస్సీ పరీక్షలు
- వయోపరిమితి 42 ఏళ్లు.. రిజర్వుడ్ వర్గాలకు ఐదేళ్లు సడలింపు
- అంతకంటే ముందే 8 రోజుల పాటు 'టెట్' నిర్వహణ
- అటవీ శాఖలో ఫారెస్టు రేంజర్లు సహా 689 పోస్టుల భర్తీ
- 2025-26లో 1వ తరగతి నుంచి 'ఐబీ' సిలబస్ అమలుకు చర్యలు
- 2035 నాటికి టెన్త్.. 2037 నాటికి ప్లస్ 2 విద్యార్థులకు ఐబీ బోర్డు సర్టిఫికేషన్‌తో పరీక్షలు
- 16 నుంచి రాష్ట్రవ్యాప్తంగా తుదివిడత 'వైఎస్సార్ చేయూత' పంపిణీ
- 26.98 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అక్కచెల్లెమ్మలకు రూ.5,060 కోట్ల సాయం
- వర్సిటీల్లో బోధనేతర సిబ్బంది పదవీ విరమణ వయసు 60 నుంచి 62 ఏళ్లకు పెంపు
- సోలార్, విండ్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో రూ.22,302 కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్
- రాష్ట్రానికి జేఎస్‌డబ్ల్యూ, ఆగ్వా గ్రీన్, ఎకోరెన్ ఎనర్జీ, రెన్యూ విక్రం శక్తి లాంటి సంస్థల రాక
- రూ.12,264.36 కోట్లతో అప్పర్ సీలేరు పంప్డ్ స్టోరేజ్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుకు పచ్చజెండా



**సాక్షి, అమరావతి:** ఉపాధ్యాయ ఉద్యోగార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. 6,100 పోస్టులతో మెగా డీఎస్సీ – 2024 రానుంది. ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలను పెంపొందిస్తూనే టీచర్ పోస్టుల ఖాళీల భర్తీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పాఠశాల విద్యాశాఖతో పాటు గిరిజన, సాంఘిక, బీసీ సంక్షేమ శాఖల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో సంపూర్ణ స్థాయిలో బోధన కొనసాగేలా భారీగా ఉపాధ్యాయులను నియమించనుంది. ఎస్సీఈఆర్టీ పర్యవేక్షణలో ఇంటర్నేషనల్ బాకలారియెట్ (ఐబీ సిలబస్) విధానాన్ని ప్రవేశపెట్టేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ ఏడాది టీచర్లకు ఈ విధానంపై సమగ్రంగా శిక్షణ ఇచ్చి 2025–26 విద్యా సంవత్సరంలో 1వ తరగతి నుంచి ఐబీని అందుబాటులోకి తీసుకురానున్నారు. ఏటా

మిగతా 3వ పేజీలో ▶

సాక్షి



# 6,100 పోస్టులతో డీఎస్సీ

▶ మొదటి పేజీ తరువాయి

ఒక్కో తరగతి చొప్పున పెంచుకుంటూ 2035 నాటికి పదో తరగతి విద్యార్థులు 'ఐబీ' బోర్డు సర్టిఫికేషన్ పరీక్షలు రాసేలా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మహిళా సాధికారతే లక్ష్యంగా ఫిబ్రవరి 16 నుంచి చివరి విడత 'వైఎస్సార్ చేయూత' పంపిణీ చేపట్టనున్నారు. సుమారు 27 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అక్కచెల్లెమ్మల ఖాతాల్లో ప్రభుత్వం రూ.5,060.40 కోట్లు జమ చేయనుంది. ఈ మేరకు బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ మంత్రి మండలి నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు.

## 'చేయూత'తో రూ.19,188 కోట్లు

పేద మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారత లక్ష్యాలుగా వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి 'వైఎస్సార్ చేయూత'ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం 45 నుంచి 60 ఏళ్ల వయసున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అక్కచెల్లెమ్మలకు ఏటా రూ.18,750 చొప్పున నాలుగేళ్లలో మొత్తం రూ.75 వేల ఆర్థిక సాయాన్ని



మంత్రి మండలి సమావేశంలో మాట్లాడుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ఉద్యోగాలను అందుకోవాలన్నదే సీఎం జగన్ లక్ష్యం. ప్రభుత్వంతో ఒప్పందానికి ఐబీ సంస్థ ముందుకు వచ్చింది. సంపన్నుల పిల్లలకే కాదు నిరుపేదలకూ తాము సేవలందిస్తామని ప్రకటించింది. 2024–25లో ఉపాధ్యాయులకు, విద్యాశాఖ అధికారులతో పాటు సంబంధిత ఇతర అధికార్లకు శిక్షణ ఇచ్చి వారి సామర్థ్యాన్ని, నైపుణ్యాలను పెంచిన తర్వాత 2025–26 విద్యా సంవత్సరం జూన్ నుంచి ఒకటో తరగతి నుంచి ఐబీ మొదలవుతుంది. 2026–27 విద్యా సంవత్సరం నాటికి రెండో తరగతికి విస్తరిస్తాం. ఇలా ఏటా ఒక్కో తరగతి చొప్పున పెంచుకుంటూ 2035 నాటికి పదో తరగతి, 2037 నాటికి ప్లస్ 2 తరగతి విద్యార్థులు ఐబీ బోర్డు జాయింట్ సర్టిఫికేషన్‌తో పరీక్షలు రాస్తారు. ఈ సర్టిఫికెట్‌తో ప్రపంచవ్యాప్తంగా

మెగావాట్లు, అనంతపురం జిల్లాలో డి.హీరేహాళ్, బొమ్మనహాళ్‌లో 850 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను నెలకొల్పుతుంది.

- నంద్యాల జిల్లా అవుకు మండలం కునుకుంట్ల, కర్నూలు జిల్లా ప్యాపిలి మండలం జలదుర్గం వద్ద జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్ రూ.1,287 కోట్ల పెట్టుబడితో 171.60 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తుంది. ఈ రెండు విండ్ పవర్ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా 200 మందికి ఉద్యోగాలు దక్కుతాయి.
- ఆగ్వా గ్రీన్ ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.4 వేల కోట్ల పెట్టుబడులతో శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలం పులిగుండ్లపల్లెలో 1,000 మెగావాట్ల సోలార్

మసీదు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంలో ఆస్తి పన్ను మినహాయింపునకు ఆమోదం.

- నేచురల్ గ్యాస్‌పై వ్యాట్ 24.5 శాతం నుంచి 5 శాతానికి తగ్గింపు.
- లార్జ్ అండ్ మెగా ప్రాజెక్టులకు వివిధ పాలసీల్లో భాగంగా రాయితీలు ఇవ్వాలన్న స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపీబీ) ప్రతిపాదనలకు ఆమోదం.
- 4వ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ రిపోర్టు, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ లైఫ్ ఇన్సూరెన్స్ ఫండ్ రూల్స్ 2024 ప్రతిపాదనలకు ఆమోదం.
- చట్టసభలకు కొత్తగా ఎన్నికైన సభ్యులతోపాటు అధికారులు, చట్టసభల సిబ్బంది తదితరులకు శిక్షణ కార్యక్రమాల నిర్వహణలో భాగంగా అసెంబ్లీ ప్రాంగణంలో ఏపీ లెజిస్లేచర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్

### 2.20 లక్షల శాశ్వత ఉద్యోగాలు!

మెగా డీఎస్సీ 2024లో భాగంగా ఒకటి రెండు రోజుల్లో నోటిఫికేషన్ విడుదల చేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా 185 సెంటర్లలో 15 రోజుల పాటు డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తాం. అంతకంటే ముందు 8 రోజుల పాటు డీఎస్సీ అర్హత కోసం టెట్ పరీక్ష నిర్వహిస్తాం. డీఎస్సీ 2024 అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు 42 ఏళ్ల వయో పరిమితిని నిర్దేశించాం. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వయోపరిమితిలో ఐదేళ్ల సడలింపు కల్పించాం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2019 నుంచి ఒక్క విద్యా రంగంలోనే 14,219 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టింది. 3వ తరగతి నుంచే సబ్జెక్ట్ టీచర్ల విధానాన్ని తేవడంతో 7,761 పోస్టుల్లో కొత్త ఉపాధ్యాయులు చేరారు. డీఎస్సీతో పాటు అటవీ శాఖలో ఫారెస్టు రేంజర్లతో సహా వివిధ విభాగాల్లో 689 పోస్టులను ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నాం. ప్రజలకు సుపరిపాలన అందించేందుకు గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థను నెలకొల్పి ఒక్కసారే 1.34 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసిన చరిత్ర మా ప్రభుత్వానిది. ఇలా వివిధ శాఖల్లో కలిపి ఇప్పటికే 2.13 లక్షల శాశ్వత ఉద్యోగాలను కల్పించాం. తాజా నోటిఫికేషన్ల ద్వారా మరో 7 వేల పోస్టులతో కలిపి 2.20 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను అందించినట్లు అవుతుంది.

ఏర్పాటుకు 42.23 ఎకరాల కేటాయింపు.

## మరికొన్ని అంశాలకూ ఆమోదం




To get the latest jobs alert on your mobile

Please Join our WhatsApp group